# తనువులు కలసిన శుభవేళ

## జంధ్యం వెంకటేష్ బాబు



# తనువులు కలిసిన శుభవేళ

జంధ్యం వెంకటేష్ బాబు

శ్రీనందన్ బుక్ హౌస్
షాపు నెం. 54/1, హెచ్.ఐ.జి. - II, బ్లాక్ - 12
మెయిన్‌రోడ్, బాగ్‌లింగంపల్లి, హైదరాబాదు - 500 044
email : srinananbooks@gmail.com
Cell : 8686 87 2669

# తనువులు కలసిన శుభవేళ

(కథల సంపుటి)

**జంధ్యం వెంకటేష్ బాబు**

ప్రథమ ముద్రణ: ఆగస్ట్ 2015

ముఖచిత్రం: శివాజీ తుంబలి

డి.టి.పి.

ధరణి గ్రాఫిక్స్, 9703295742

ప్రింటర్

జె.వి.ప్రింటర్స్

బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్

ప్రచురణ

**శ్రీనందన్ బుక్ హౌస్**

**షాపు నెం. 54/1, హెచ్.ఐ.జి. – II, బ్లాక్ – 12**

**మెయిన్‌రోడ్, బాగ్‌లింగంపల్లి, హైదరాబాదు – 500 044**

email : srinananbooks@gmail.com

Cell : 8686 87 2669

వెల: **రూ॥ 60.00**

## విషయ సూచిక

1. **తనువులు కలసిన శుభవేళ**
   ఆంధ్రభూమి వారపత్రిక 2.1.98 సంచిక
2. **ప్రకృతి ఒడిలో చినుకుల సవ్వడిలో**
   ఆంధ్రభూమి వారపత్రిక 6.10.2000 సంచిక
3. **మోజు ప్రేమ**
   ఆంధ్రభూమి వారపత్రిక 22.10.99 సంచిక
4. **వెన్నెల చీర**
   ఆంధ్రభూమి వారపత్రిక 30.8.2013 సంచిక
5. **ఓ కన్నేసి వుంచండి**
   ఆంధ్రభూమి వారపత్రిక 30.8.90 సంచిక
6. **మనిషిలో మనిషి**
   ఆంధ్రభూమి వారపత్రిక
7. **క్షణికం**
   ఆంధ్రభూమి సంచిక
8. **మొహమాటస్తుడు**
   శ్రీకారం మాసపత్రిక ఎప్రిల్ 1997 సంచిక
9. **ఎదురు దిక్కు**
   శ్రీకారం మాసపత్రిక మార్చి 1997 సంచిక
10. **'వయసా!నీకిది తెలుపా!**






# తనువులు కలిసిన శుభవేళ

ఆంధ్రభూమి సచిత్ర వారపత్రిక 1.11.2007 సంచిక

ఆంధ్రభూమి సచిత్ర వారపత్రిక సౌజన్యంతో...

అమెరికా నుండి హైదరాబాద్‌కి విమాన ప్రయాణం. హైదరాబాద్ నుండి గుంటూరు జిల్లాలోని ఆ మారుమూల గ్రామం వరకూ ఏ.సి.కారులో ప్రయాణం.

*పల్లెకు చేరేవరకూ సమన్విత్‌కి పెద్దగా ఇబ్బందిగా అనిపించలేదు. కారు దిగి పాతకాలం నాటి ఇంటిని పరిశీలించి చూడగానే 'ఇండియాలో ఇళ్ళు ఇలా వుంటాయా?' అనిపించింది. ఉక్కపోత వాతావరణం అనీజీనెస్‌ని కలిగించింది.*

నిలువెత్తు విగ్రహం వరండాలో నుండి నెమ్మదిగా నడుచుకుంటూ వచ్చి తన ముందు ఆగి" ప్రయాణం బాగా సాగిందా మనవడా!" అడిగాడాయన.

సమన్విత్ ఆయనకేసి చిరునవ్వుతో చూసాడు.'పరస్పర కలయిక మొదటి సారే కావచ్చు.కానీ తామిద్దరూ ఒకరికొకరు సుపరిచితులే! ఫొటోల్లో చూసుకోవడం, ఫోన్‌లో పలకరించుకోవడం, ఎప్పుడే జరుగుతున్నదే! అంతేకాదు తామిద్దరికీ వారధిగా వున్న డాడీ నుండి ఈ తాతగారి గురించి ఎన్ని కబుర్లు తను విన్నాడో!'

అతడు నిలువుగా తలాడించి"బాగున్నారా తాతయ్యా?" అడిగాడు.

ఆయన నవ్వాడు.

కారు శబ్దం విని లోపల నుండి పరుగెత్తుకొచ్చారు పదిమంది. పెదనాన్న, పెద్దమ్మ, చిన్నాన్న, పిన్ని,పెదనాన్న కొడుకు జగన్, అతడి భార్య రేణుక, వారి పాప జాహ్నవి, చిన్నాన్న కొడుకులు ఈశ్వర్, కూతురు ప్రీతి..రక్త సంబంధీకులందర్నీ ఒక్కసారిగా చూడడంతోనే అతడికి చాలా ఆనందం కలిగింది.

అందరూ అతడిని చుట్టుముట్టి ప్రశ్నలతో ఉక్కిరి బిక్కిరి వేసారు. అతడు అందర్నీ పేరు పేరునా పలకరించాడు.

ఆ ఇంట్లోని ప్రతి ఒక్కరూ తనపట్ల ప్రదర్శిస్తున్న ప్రేమాభిమానాలు, కొత్తగా, గమ్మత్తుగా అనిపించాయి సమన్విత్‌కి.

✲✲✲

వేణుకి ఇరవై రెండేళ్ళ వయసుంటుంది. తన ఈడువాడే కావడం, తనలాగే కంప్యూటర్స్ చదువుతుండడంతో స్నేహం కుదిరింది.

"నీకూ,నాకు రెండు నెలల వయసు తేడా వుంది. మరి నేను నిన్ను 'అన్నయ్యా' అని పిలవాలా! లేక 'వేణు' అనొచ్చా?" అడిగాడు సమన్విత్.

అతడు పెద్దగా నవ్వి "ఒరేయ్ వేణూ! అని పిలువ్..సరేనా?" అన్నాడు.

ప్రీతి కాఫీ కప్పుతో గదిలోకొచ్చింది. "హాయ్ పెళ్ళి కూతురా?" చెల్లెల్ని పలకరించాడు సమన్విత్. ఆమె పెళ్ళి కోసమే అతడు అమెరికా నుండి వచ్చింది. కాఫీ కప్పు అందించాక"ఏం

మాట్లాడుకుంటున్నారన్నయా?"అడిగింది.

"పిలుపులు ఫిక్స్ చేసుకుంటున్నాం"

"అంటే?"

"అంటే వీడిని'అన్నయ్య' అనాల్నా?లేక 'వేణు' అని పిలవాలా...అన్నది మాట్లాడు కుంటున్నాం" చెప్పాక నవ్వాడు సమన్విత్.

ప్రీతి నవ్వి వెళ్ళిపోయింది.

"సరే! కాసేపు రెస్ట్ తీసుకో. సాయంత్రం ఇద్దరం అలా పొలాల వైపు వెళ్దాం" చెప్పాడు వేణు.

సమన్విత్ తలాడించాడు. 'తనింతవరకూ అమెరికాలోని స్పీడ్ కల్చర్‌లో బ్రతికాడు. ఈ దేశం వచ్చాక ఈ గాలిలోనే ఏదో తెలియని ప్రశాంతత వుండి తన మనుసును తాకుతున్న ఫీలింగ్ కలుగుతోంది. కాని...కాని వాతావరణమే కాస్త ఇబ్బందికరంగా వుంది' మనసులోనే అనుకున్నాడు.

ఆ సాయంత్రం సమన్విత్, వేణుతో కలిసి పొలాల వైపు నడిచాడు.తను రోడ్డమ్మట నడుస్తుంటే,ఇళ్ళ ముందు కూర్చున్న కొందరు వ్యక్తులు తనకేసి అదోలా చూడటం,గుసగుస లాడుకోవడం గమనించాడు.ఒకరిద్దరు వేణును అడిగారు."ఏరా వేణు! తను పాండురంగం కొడుకా?"

"అవును"

"అమెరికా నుండి ఎప్పుడొచ్చాడు?"

" ఈ ఉదయమే"

ఆ చూపులు,పలకరింపులు అతనికి నవ్వు తెప్పించాయి.

సమన్విత్ నవ్వు చూసి వేణు అడిగాడు."ఎందుకు నవ్వుతున్నావ్?"

"అమెరికా గుర్తుకొచ్చింది"

"ఎందుకు?"

"అక్కడ ఎవ్వరికీ ఇతరుల గురించి పట్టించుకునేంత ఓపిక, తీరిక వుండవు. ఇలా ఇతరులను పరిశీలనగా చూడడం, ఆరాలు తీయడం అసలుండదు"

వేణు మాట్లాడలేదు. నవ్వి ఊరుకున్నాడు. 'తన పల్లె జనం చూపించే అత్యుత్సాహం, తనను సిగ్గుపడేలా చేస్తుందేమో' అనిపించింది సమన్విత్‌కి.

ఊరు దాటి పొలం చేరుకున్నారిద్దరూ.

పచ్చటి పొలాలు స్వచ్ఛమైన చల్లని గాలి. పొలాల్లో అక్కడక్కడా కష్టపడుతూ కనిపించే

జనం. ఈ వాతావరణంలో ఆర్టిఫిషియాలిటీ లేదు.అంతా స్వచ్ఛతే.కాని..కాని .. మనిషికి కావలసింది ఇలాంటి జీవితమా? అమెరికాలో పుట్టి పెరిగిన భావజాలం మనసుని తృప్తి పరచలేదు.అతడికి ఆ జనం మీద జాలి కలిగింది.

వేణు పొలమంతా పరికించి చూసాక, మోటార్ షెడ్ వైపు అడుగులేస్తుంటే సమన్విత్ అడిగాడు"అటెక్కడికి?"

"మన పాలేరు సంజీవి మోటర్‌షెడ్‌లో వున్నాడేమో చూసి వస్తాను.తనైతే తాటిచెట్టు ఎక్కి తాటి గెలలు కొడతాడు"

"సరే! నేనూ వస్తానుండు" సమన్విత్ అతడి వెనకే నడవసాగాడు.

ఇద్దరూ మోటార్‌షెడ్‌కి పదడుగుల దూరం వరకూ వెళ్ళాక వేణు అడుగులు ముందుకు పడకుండా ఆగాయి.సమన్విత్ అతడి ముఖంలోకి చూసి 'ఆగావేం?' అన్నట్టుగా కళ్ళెగరేసాడు.

వేణు ఏదో చెప్పబోయాడు. సరిగ్గా అదే క్షణం సమన్విత్ చెవులను తాకాయి ఆ శబ్దాలు...స్త్రీ పురుష సంయోగం వేళ వారివురి నోట వెలువడే మైమరపు మూలుగులు..

సమన్విత్‌కి అర్థం కాలేదు. అందుకే వేణు అతడిని ఆపాలని ప్రయత్నించే లోపే వడివడిగా అడుగులు వేసాడు.

మోటార్‌షెడ్‌కి తలుపు లేదు.చుట్టూ ఎత్తయిన గోడ, ఆపైన సిమెంటు రేకుల కప్పు మాత్రమే ఉంది.

ఆ కప్పు కింద,ఆ నాలుగు గోడల మధ్య మట్టి మీద పడుకుని, చెమటలు కక్కుతూ కష్టపడుతున్న ఆ శరీరాలను అతడు చూసాడు.

కొద్ది క్షణాలు మెదడు పనిచేయలేదు.అప్రయత్నంగానే సవ్వడి చేయకుండా వెనుదిరిగాడు. వేణుకి దగ్గరగా వెళ్ళాక అతడి ముఖంలోకి చూడడానికి ఇబ్బందిగా అనిపించింది.

అతడే"పద వెళ్దాం" అంటూ వెనుదిరిగాడు.

మాటలు షెడ్‌లోని వారికి వినిపించనంత దూరం వచ్చాక సమన్విత్ అడిగాడు"అతడెవరో నీకు తెలుసా?"

"మన పాలేరు"

"మరి ఆవిడ?"

"అతడి భార్య"

అదిరిపడి వేణు ముఖంలోకి చేసాడు సమన్విత్."భార్య భర్తలు ఇలా...ఇలా కక్కుర్తిగా, కటిక నేలమీద, మట్టి వాసనలో...అసలు దీన్ని రొమాన్స్ అంటారా?"

సమన్విత్ అలాంటి దృశ్యం చూడవలసివచ్చినందుకు బాధపడడమో లేక ఆవేశపడడమో జరుగుతుందని మాత్రమే అనుకుంటూ వస్తున్నాడు వేణు.కానీ అతడి మాటలు

విన్నాక కొద్ది పాటి అయోమయం కలిగింది.'అసలు అతడేమంటున్నాడు?'

"అంటే నువ్వనేదేమిటి?"

"చాలా దేశాలలో ఇప్పటికీ భారతీయులంటే మురికి మనుష్యులనే అభిప్రాయమే ఉంది.ఇప్పుడీ రొమాన్స్ చూసాక నాకూ ఆ అభిప్రాయమే కలుగుతోంది.కనీస వసతులు, ఇరువురి శరీరాలు పరిశుభ్రంగా ఉండాలి కదూ? అలాంటివేమీ లేకుండా ఎవరైనా వస్తారేమో నని భయపడుతూ మట్టిమీద పొర్లాడుతూ చెమట వాసనను భరిస్తూ, వీలయినంత త్వరగా సెక్స్‌ని ముగించడం.అది సెక్స్‌ని ఎంజాయ్ చేయడం ఎలా అవుతుంది? అందుకే వాళ్ళకు మేనర్స్ లేదనే బాధ కలుగుతోంది నాకు" సమన్విత్ చాలా చిరాకుగా ముఖం పెట్టాడు.

వేణు సమన్విత్‌కేసి పరిశీలనగా చూస్తున్నాడు. అతడు అన్న మాటలు తనకు బాధ కలిగిస్తున్నాయి. కానీ వాదించడం వలన ప్రయోజనం లేదు.

"సరే!వెళ్దాం పదా" అంటూ బయల్దేరదీసాడు వేణు.

☼☼☼

పెళ్లి పనులు మొదలయ్యాయి.

ఇంటికి రంగులేయించడం,గడపలకు పసుపుకుంకుమలద్దడం,పట్నం నుండి సరు కులు తేవడం, పెళ్ళి పత్రికలు ప్రింటింగ్,వంటవాళ్ళ హడావుడి,బట్టలు,నగల కొనుగోళ్ళు – 'పెళ్ళంటే ఇంత హడావుడి వుంటుందా' అనుకున్నాడు సమన్విత్.

పెళ్ళి ఇంకో వారం రోజులు వుందనగానే ఊరు నుండి దిగింది తన మేనత్త మీనాక్షి. ఆమె వెంట మేనకోడలు సుమతి కూడా వుంది.

"ఏం నాయనా సమన్విత్! నన్ను చూడాలని వారం ముందుగానే ఈ పెళ్ళికి వచ్చాను"అంటూ ఆప్యాయత కురిపించింది.

అతడికి తన మేనత్త మీదగానీ,ఆమె పద్దెనిమిదేళ్ళ కూతురు మీదగానే ప్రత్యేక అభిమానం కలగలేదు.

పెళ్ళి ముహుర్తానికి మరో మూడు రోజులే టైముంది.పెళ్ళిపనులు ఊపందు కున్నాయి.

ఆ రోజు మధ్యాహ్నం కాసేపు నిద్రపోయి లేచాక, సమన్విత్ వేణు కోసం ఇల్లంతా వెతికాడు.అతడు కనిపించలేదు."తాతయ్యా! వేణు ఎక్కడికెళ్ళాడు?"

"పొలానికి వెళ్ళాడురా"

"సరే! నేనూ పొలం వరకూ వెళ్తాను" అంటూ ముందుకు అడుగులేస్తుంటే సుమతి వచ్చింది.

" బావా! నేనూ నీ వెంట వస్తాను"

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Tanuvulu+Kalisina+Subhavela**

* * *